# కులమత లకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రంజాన్

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్

ఇబ్రహీంపట్నం, మార్చి 28(ప్రజా కలం):

మంచాల మండలం రంజాన్ మాసం సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని మర్రి గూడ మండలం ఖుదా బక్ష్ పల్లి గ్రామంలోని స్థానిక రిపోర్టర్ మహమ్మద్ వహీద్ ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు పవిత్రమైన మనస్సుతో రంజాన్ మాసంలో ఉప వాసం ఉంటూ కుల మతాలకు అతీతంగా హిందూ ముస్లిం బాయి బాయి అంటూ అందరి తో కలసి మెలసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకునే గొప్ప పండుగ రంజాన్ అన్నారు. అనంతరం ముస్లిం పెద్దలు మాధగోని జంగయ్య గౌడ్ ను రిపోర్టర్ మహమ్మద్ వహీద్ శాలువాతో ఘనంగా సన్మానించారు. వెంటనే మహమ్మద్ వహీద్ ముస్లిం కుల పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచాల మండలం వైయస్ఆర్ యువసేన నాయకుడు లొంగరి యాదగిరి ముస్లిం సోదరుల కరీం బషారత్ మహమ్మద్ జిలని జాపర్ జావిద్ యూసుఫ్ నిరంజన్ మాజిద్ సాజిద్ మిద్దె లింగం మైలరపు గిరి తదితరులు పాల్గొన్నారు



# చిన్న వయసులోనే షాదుల్లా మృతి చాలా బాధాకరం

## మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 28.

నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షాదుల్లా అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం తెలుసుకున్న పారుఖ్ హుస్సేన్ బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం ఉదయం పరామర్శించి, 10,000/ – వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వయసులోని యువకుడు షాదుల్లా మృతి చెందడం బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి వారి పిల్లలను మైనార్టీ హాస్టల్లో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పిస్తామని పేర్కొన్నారు. ఆవేశంతో యువకులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని, వారు ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు అనాథలుగా మిగిలిపోతారని ఆయన విచారం వ్యక్తం చేశారు. షాదుల్లా వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ వ్యాపారంలో నష్టం రావడంతో అప్పులు బాధతో ఆత్మహత్య పరిష్కారం కాదని ఆవేదన చెందారు. పేద ప్రజలకు ఆపద ఎక్కడ ఉంటే తాను అక్కడ ఉంటానని, పదవులు ఎప్పుడూ ఎవరికీ శాశ్వతం కాదన్నారు. తనకు పదవి ఉన్నా లేకున్నా దుబ్బాక ప్రజలతో 30 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు దుబ్బాక నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు మరిచిపోనని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో యువకులు మందు కల్లు తాగి, బెట్టింగులు అలవాటు పడి ఇలాంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయని గుర్తు చేశారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిపిస్తే విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటే అందరూ సంతోషం వ్యక్తం చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చింతకింది మంజూరు, సీనియర్ నాయకులు సత్తుగారి కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చారి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఇసాక్, మహమ్మద్ రఫీ, గ్రామ నాయకులు బాసం నరసింహారెడ్డి, గౌరీ గారి పరుశరాములు, బంగారెడ్డి లింగారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### - సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు
### -గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్:28 మార్చి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద వాసవి క్లబ్ గజ్వేల్–ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం శుక్రవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులు అని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆర్యవైశ్యులు మరిన్ని సేవలు చేస్తూ రాజకీయాల్లో రాణించాలని కోరుకుంటూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని అన్నారు.:ఈ కార్యక్రమంలో పురోహితులు దేశపతి రాజశేఖర శర్మ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్, వహీద్, కాంగ్రెస్ నాయకులు సమీర్, నక్క రాములు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జంగం రమేష్ గౌడ్, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, నంగునూరి సత్యనారాయణ, గోలి సంతోష్,నేతి శ్రీనివాస్,ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్,కైలాస ప్రభాకర్,ఎర్రం శ్రీనివాస్, గౌరీ శంకర్, సిద్ధి నవీన్, గంగిశెట్టి వెంకటేశం, ఉమేష్, కైలాస ప్రశాంత్, రాము, గంగాధర్, శ్రీహరి, గంగ రమేష్, శంకరయ్య,ఆర్యవైశ్య నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

### - ఇజ్రాయిల్ కుటుంబానికి 5 ఎకరాలభూమి గవర్నమెంట్ ఉద్యోగం కల్పించాలి
### - కందుకూరు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించిన
### - మాదిగల జాగృతి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణ
### - సీనియర్ జర్నలిస్టు జేఏసీ చైర్మన్ ఒత్తుల రఘుపతి - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివగళ్ళ యాదయ్య





**కందుకూరు,మార్చి 28 (ప్రజాకలం ప్రతినిధి):**

ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం అని మాదిగల జాగృతి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివగళ్ళ యాదయ్య అన్నారు. ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కందుకూరు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల హత్యకు గురైన ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం చేయాలని న్యాయం జరిగే వరకు మాదిగల పోరాటం చేయడం జరుగుతుందన్నారు. దళితులపై దాడులు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా




గొంతు గద్దర్ ఉండి ఉంటే ఇలాంటి పరిస్థితులు మా మాదిగల కు వచ్చేది కాదు ఆయన అన్నారు. ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఐక్యమత్యంగా పోరాటం చేస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సబితమ్మ వెంటనే ఇజ్రాయిల్ కుటుంబానికి న్యాయం చేయాలని లేనివక్షంలో మహేశ్వరం నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకుంటామని మాదిగల జాగృతి సేవా సంఘం హెచ్చరించింది. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీలో సబితమ్మ ఉన్నప్పుడు ఇజ్రాయిల్ సబితమ్మ కోసం ఎంతగానో పనిచేశారని పనిచేసిన కృతజ్ఞత లేకుండా చేయడం విడురంగా ఉందన్నారు. సబితమ్మకు దళిత వర్గం అంటే చిన్న చూపుచూస్తున్నారని వారన్నారు. దళితుల సంక్షేమం కోసం అభివృద్ధి లక్ష్యంగా మాదిగలను చైతన్య పరుస్తూ నిత్యం పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఇజ్రాయిల్ ని అందరూ చూస్తుండగానే హత్య చేశారని హత్య చేసిన వారిని వెంటనే శిక్షిం చాలని మాదిగ నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగల జాగృతి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అందుగుల సత్యనారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివగళ్ళ యాదయ్య, సీనియర్ జర్నలిస్టు జెఏసీ చైర్మన్ రఘుపతి,రాష్ట్ర కోశాధికారి పుట్టగల జగన్, శ్రీధర్, రాజు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు ఓవైసీ బ్రదర్స్ మెప్పు కోసం పని చేసే పార్టీలే

### -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి
### -మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్
### -రెండో రోజు కొనసాగిన బిజెపి నేతల రిలే నిరాహార దీక్షలు
### -మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు







**బాలాపూర్, మార్చి 28 (ప్రజాకలం ప్రతినిధి):**

మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి చారి, ముఖేష్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో పేద ప్రజలపై పెంచిన ఇంటి పనుల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ రెండవ రోజు రిలే నిరాహార దీక్ష కార్పొరేషన్ కార్యాలయం ఎదుట కొనసాగించారు వారికి మద్దతుగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణి రుద్రమ రెడ్డి, గంగాపురం వెంకట్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి హాజరై సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాణీ రుద్రమ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీలో ఓవైసీ బ్రదర్స్ మెప్పుకోసం పనిచేసే పార్టీలే తప్ప పేద ప్రజల అవసరాలు పట్టించుకునే పార్టీలు కావని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేసిందని ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా అదే పాలన కొనసాగిస్తున్నారని, అప్పుల మీద అప్పులు చేస్తూ దాని భారాన్ని పేద ప్రజలపై పన్నుల రూపాన వసూలు చేసి పీడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పేద ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యతను మరిచారని అన్నారు. పెంచిన ఇంటి పన్నులను తగ్గించేంతవరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని పేదల పక్షాన పోరాడే భారతీయ జనతా పార్టీ ఎక్కడ వెనుకడుగు వేయదని తెలిపారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి పేద ప్రజల పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ ప్రధాన కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా మోర్చా సభ్యులు, బీజేవైఎం నాయకులు మరియు పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ముస్లింలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు



సిద్దిపేట:28 మార్చి 2025

( ప్రజా కలం ప్రతినిధి)

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలో ముస్లింలకు ప్రతి సంవత్సరం రంజాన్ కిట్లను పంపిణీ చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను పూర్తిగా విస్మరించిందని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు విమర్శించారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలో 26వ వార్డు ల్ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ కెమ్మసారం ప్రవీణ్ తన సొంత ఖర్చుతో పేద ముస్లింలకు రంజాన్ కిట్లు అందించడం గొప్ప కార్యక్రమం ఆయన తెలిపారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ తోపాను కూడా రాజకీయం చేసి పేద ముస్లింలకు అందకుండా చేస్తున్నారన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధి 26వ వార్డులో కౌన్సిలర్ ప్రవీణ్ ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్స ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లింలకు రంజాన్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశానుసారం ప్రత్యేకంగా ముస్లింలకు రంజాన్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ముస్లింలు అందరూ సుఖ సంతోషాలతో రంజాన్ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు, నాయకులు వజీర్, మల్లేశం, లక్ష్మీనారాయణ, బాబా, మల్లారెడ్డి, సాయి పలువురు పాల్గొన్నారు.





# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

సిద్ధిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి మార్చి 28.

ఆత్మీయత ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక కాని తోగుట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని తొగుట మండల పరిధిలోని వెంకట్రావుపేటలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కెసిఆర్ ఆలయంలో సర్వ మతస్తులకు అండగా నిలిచి, రంజాన్ పండుగను రాష్ట్ర పండుగ గుర్తించడం జరిగిందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో పాటించే ఉపవాస దీక్షలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. రంజాన్ పండుగ చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు శభాష్, షాదుల్, జహంగీర్, టిఆర్ఎస్ నాయకులు పిట్ల వెంకటయ్య, బండారు స్వామి గౌడ్, సుత్తారి రాములు, ఈదుగల పరశురాములు, పాల లక్ష్మీ నరసయ్య గౌడ్, కొమురయ్య, లింగం, పులిగారి గణేష్, పులిగారి లక్ష్మణ్, కళ్లెపు నరేష్, బెజ్జనమైన నవీన్, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీ బస్టాండ్ లో మొబైల్ ఫోన్లో చోరీ

## నిందితులను పట్టించిన ట్రాఫిక్ పోలీస్

**కంటోన్మెంట్ :మార్చి 28 ప్రజా కలం ప్రతినిధి**

కంటోన్మెంట్ నియోజక వర్గం జూబ్లీ బస్సు స్టాండ్ లో సెల్ ఫోన్ చోరీ చేస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్టు చేశారు.జూబ్లీ బస్టాండ్ లో ప్రయాణికులను టార్గెట్ చేసి వారి నుంచి మొబైల్ ఫోన్లను దొంగలించడం వీరికి వెన్నతో పెట్టిన విద్యని పోలీసులు వెల్లడించారు.ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మారేడుపల్లి లో విధులు నిర్వహిస్తున్న బి.సుధాకర్ శు




క్రవారం ఉదయం సికింద్రాబాద్ క్లబ్ ఇన్ గేట్ వద్ద జిగ్ జాగ్ బారిగేటింగ్ ఏర్పాటు చేసి జే.బి.ఎస్ లో వున్నా అవుట్ పోస్టుకి వెళుతున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు జే.బి.ఎస్.లో సెల్ ఫోనును దొంగిలించి పారిపోతున్న వారిని గమనించి, వెంబడించి చాకచక్యంగా పట్టుకొని మారేడుపల్లి పోలీస్ లకు అప్పగించారు. సరియైన సమయంలో స్పందించి మొబైల్ దొంగలను పట్టుకున్న హెూమ్ గార్డ్ బి.సుధాకర్ ను నార్త్ జోన్,ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్, జి. శంకర్ రాజు శాలువాతో అభినందించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సిఐ, ఎస్ఐ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 11మంది రైతులకు 10 లక్షల సన్నకార రుణాలు చెక్కులను అందించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్

**శంషాబాద్, మార్చి 28 ప్రజా కలం ప్రతినిధి**

శంషాబాద్ మండల చిన్న గోల్కొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బొమ్మ దవనకర్ గౌడ్ అధ్యక్షతనలో మహా జనసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్యాక్స్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 11మంది రైతులకు 10 లక్షల సన్నకార రుణాలు చెక్కులను అందించడం జరిగింది, అదేవిధంగా సరైన పత్రాలు లేనిది ఐదు మంది రైతులను ఓటు జాబితా నుండి తొలగించడం జరిగింది.అదేవిధంగా 191 మంది స్వర్గస్తులైన రైతులను ఓటరు జాబితా నుండి తొలగించడం జరిగింది. బొమ్మ రావణాకర్ గౌడ్ మాట్లాడుతూ సంఘం అందించే సేవలను ప్రతి రైతు సంఘం ఇచ్చే ప్రతి రుణాన్ని తీసుకోవాలని ప్రతి రైతు బాగుపడాలని తెలపడం జరిగింది. బంగారంపై రుణాలు ఇదివరకు 40000/- 10 గ్రాములకు




గాను 50 వేల రూపాయలు 10 గ్రాములకు ఇచ్చేంతకు తీర్మానం చేయడం జరిగింది, అదేవిధంగా ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతుల సూచనలు సలహాలు తీసుకొని వారిని సమాధానపరుస్తూ సభను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు ,పాలకవర్గ సభ్యులు ఏనుగు దేవేందర్ రెడ్డి, బాల్య నాయక్, ప్రశాంత్ రెడ్డి ,విజయలక్ష్మి, రూప సీఈవో యాదయ్య, మధుమతి, సురేష్, జగపతి, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు బాల్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ కుమార్, కుమ్మరి నరసింహ, నారాయణరెడ్డి వట్టెల మల్లేష్ యాదవ్ నవారు అనంతరెడ్డి యాదిరెడ్డి ప్రభాకర్ పాండురంగారెడ్డి తదితరులు రైతులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారికి వినతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 28.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజయేందర్ రెడ్డి, సుంచు నరేందర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కోసం ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో స్కావెంజర్లను నియమించింది. ప్రారంభంలో మూడు మాసాలకు సంబంధించి అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించిన వేతనాలను విడుదల చేసింది. ప్రస్తుతం డిసెంబర్ మాసం నుండి వేతనాలు రాక స్కావెంజర్లు ఇబ్బందులకు గురవుతున్నారనీ వెంటనే ప్రభుత్వం స్కావెంజర్ల వేతనాలకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని, సామాజిక కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్ లు మంజూరు చేయాలని, ఎస్ ఎస్ సి 2024 సంవత్సర మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, ఎస్ ఎస్ సి 2025 మూల్యాంకన కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రాతినిధ్యం చేశారు.



# యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలి

## - దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని విజ్ఞప్తి- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్ధిపేట జిల్లా మార్చి 28 ప్రజాకలం ప్రతినిధి

జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నద్ధం కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి అదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో యాసంగి వరిధన్య కొనుగోలు ప్రక్రియకి సంబంధించి అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 419 వరి ధాన్య కేంద్రాలలో తాలు తీసే యంత్రాలు, తేమశాతం కొలిచే యంత్రాలు, కాంటాలు, టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, తాగునీటి వసతి, ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమకూర్చుకొని ఆయా ప్రాంతాలలో వరి కోత జరుగుతున్న క్రమంగా ఏప్రిల్ మొదటి వారం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని తెలిపారు. ఈ యాసంగిలో 419 అన్ని కేంద్రాల్లో సన్నరకం



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొడ్డు రకం కాకుండా సన్న రకం ధాన్యాలను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో దొడ్డు రకం సన్నరకం ఎన్ని ఎకరాల్లో వేశారు..? ఏప్పుడు హార్వెస్టింగ్ చేస్తారనే విషయాలకై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తేమశాతం రాగానే వెంటనే గన్ని లలో లోడ్ చేసి వివిధ గోదాములకు తరలించేందుకు సరిపడినన్నీ లారీలను అందుబాటులో ఉంచుకోవాలని ట్రాన్స్పోర్ట్ కాంటాక్ట్ లకు తెలిపారు. కేంద్రాల్లో ఎలాంటి ఇల్లీగల్ యాక్టివిటీస్ జరగకుండా చూసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. అన్ని కేంద్రాలలో కాంటాలను చెక్ చేయాలని లీగల్ మెథడ్ మెథడాలజీ అధికారులకు తెలిపారు. అకాల వర్షాలు మరియు రాళ్ల వానలు బారిన పడకుండా కేంద్రాలలో తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని మరియు సెంటర్ అధికారులకు వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేస్తే రెండు నుంచి మూడు రోజుల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు జమవుతాయని తెలిపారు. జిల్లాలో బ్యాంకులలో ధాన్యం కొనుగోలు డబ్బులు జమలో ఇతరత్రా సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఎల్డీఎం కి తెలిపారు. క్రితం లాగానే రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి సహకరించాలని ఎలాంటి జాప్యం చేయకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరిగేందుకు అందరు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా సివిల్ సప్లై అధకారి తనుజ, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ, ఏసీపీలు మధు, పురుషోత్తం, సతీష్, ఎల్ డి ఎం హరిబాబు, డి ఎం మార్కెటింగ్ నాగరాజు, డి ఏ ఓ రాధిక, ఇతర శాఖల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారికి వినతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి మార్చి 28.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ల వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు చిట్యాల విజయేందర్ రెడ్డి, సుంచు నరేందర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పరిశుభ్రత కోసం ప్రభుత్వం సెప్టెంబర్ మాసంలో స్కావెంజర్లను నియమించింది. ప్రారంభంలో మూడు మాసాలకు సంబంధించి అనగా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ మాసాలకు సంబంధించిన వేతనాలను విడుదల చేసింది. ప్రస్తుతం డిసెంబర్ మాసం నుండి వేతనాలు రాక స్కావెంజర్లు ఇబ్బందులకు గురవుతున్నారనీ వెంటనే ప్రభుత్వం స్కావెంజర్ల వేతనాలకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని, సామాజిక కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సిసిఎల్ లు మంజూరు చేయాలని, ఎస్ ఎస్ సి 2024 సంవత్సర మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలని, ఎస్ ఎస్ సి 2025 మూల్యాంకన కేంద్రంలో సదుపాయాలు కల్పించాలని సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రాతినిధ్యం చేశారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మల్లాపూర్,మార్చి 28(ప్రజా కలం):

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులు కష్టపడి చదివి సమాజానికి తల్లిదండ్రుల కు మంచి పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో గల శ్రీ నికేతన్ ప్లే స్కూల్ లో జరిగిన గ్రాడ్యుయేట్ డే సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఎంబీబీఎస్ సాధించిన వారికి తానే స్వయంగా ఫీజు మొత్తం చెల్లిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నారహింహా ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నెమలి రవి, ఉస్మాన్ ,కాలనీ ప్రెసిడెంట్ నర్సింహా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com